జాతకాలు సూచించే ప్రమాదాల భయంవల్లనే యెక్కువమంది వాటిని అతిక్రమించలేక పోతున్నారేమో?

రిక్షా దిగి నిలబడ్డాడు రామకృష్ణ. ఇంట్లోనుంచి హడావుడిగా ఓ పెద్దమనిషి బయటికొచ్చాడు. శాస్త్రి రిక్షావాడికి డబ్బిచ్చి ఆ పెద్దమనిషివేపు తిరిగాడు.

"నమస్కారం! రండి!" ఆహ్వానించా డాయన.

ఆయనతోపాటు ఇంట్లోకి నడిచారు శాస్త్రి, రామకృష్ణ!

లోపలగది చాలా నీట్‌గా ఉంది. పెళ్ళిచూపులకోసం అలంకరించే గది లాగానే ఉంది. సోఫా, ఎదురుగ్గా కుర్చీలూ—

సోఫాలో కూర్చున్నారిద్దరూ.

పెద్దమనిషి లోపలికెళ్ళాడు.

"ఈయనెవరు మామయ్యా?" శాస్త్రి నడిగాడు రామకృష్ణ.

"ఆ పిల్లకు బాబాయ్ అవుతాడు."

"ఓహో!"

పది నిమిషాలు గడచిపోయింది. రామకృష్ణకు చిరాకుగా ఉంది. ఇది పదకొండో సంబంధం తను చూడడం! ఇంత వరకూ ఒక్క అమ్మాయ్ కూడా నచ్చలేదు. కేవలం పిలను చూసి వివాహం నిశ్చయం చేసుకోడానికనే పదిహేను రోజులు సెలవు



# జాతకం

యర్రంశెట్టి శాయి

పెట్టాడు తను. అప్పుడే పదమూడు రోజు లయిపోయింది. ఇది గాక చూడాల్సిన సంబంధాలు మరో రెండు మూడున్నాయ్. తన అదృష్టం బాగుండ లేదు. లేకపోతే ఇన్ని సంబంధాలు చూడాల్సి రావడమా! ఈలోగా మరో వ్యక్తి సంచి తీసుకుని బయటినుంచి లోపలి కొచ్చాడు. "నమస్కారం!" అన్నాడతను లోపలి కెళ్ళిపోతూ. "బహుశా స్వీట్లు వగైరా తెచ్చి ఉంటారు!" నవ్వుకున్నాడు రామకృష్ణ.

ఈ కొద్ది రోజుల అనుభవంలోనూ తనకీ పెళ్ళి చూపుల తతంగాలన్నీ అర్థమయిపోయినాయ్.

"ఆయన అమ్మాయి తండ్రి!" రామకృష్ణతో చెప్పాడు శాస్త్రి. మరి కొద్ది నిముషాలు గడిచినయ్.

రామకృష్ణతో పాటు శాస్త్రి కూడా చిరాకు కలిగింది. ఇదిగాక మరో రెండు సంబంధాలు ఇదే రోజు చూడాల్సి వుంది. ఇక్కడ ఆలస్యమయితే టైము చాలదు.

ఇంతలో ఒక సన్నటావిడ అమ్మాయిని తీసుకొచ్చి వారి కెదురుగ్గా వున్న కుర్చీలో కూర్చోబెట్టి లోపలి కెళ్ళిపోయింది.

ఆ యువతిని చూస్తూనే రామకృష్ణ అప్రతిభు డయిపోయాడు.

కళ్ళు మిరుమిట్లు గొలిపే అందం. తనింతకాలంగా యెదురుచూస్తున్న యువతి కేవలం ఈమేననిపించింది. ఆమె తలెత్తి నెమ్మదిగా రామకృష్ణవేపు చూసి మళ్ళీ తల దించుకుంది

ఆమె చూపులు రామకృష్ణని పూర్తిగా వివశుడిని చేసినయ్.

"నీ పేరేమిటమ్మా?" అడిగాడు శాస్త్రి.

"సంధ్య!" తీయని గొంతుతో జవాబిచ్చిందామె.

ఆమె తండ్రి వచ్చి కూర్చున్నాడు వాళ్ళ దగ్గర.

"బి.ఏ. పాసయిందండీ! మా మిసెస్‌కి కొంచెం మతిస్థిరం లేనిమనిషి. అందుకని ఇంటిపనంతా అమ్మాయే చూసుకుంటుంది" చెప్పాడతను.


అతని మాటలు శాస్త్రిని కలవరపరచినయ్.

అతనిభార్యకి మతిస్థిరం లేదన్న విషయం తనకు తెలీదు.


ఆ పిల్ల పినతండ్రి ప్లేట్లలో ఫలహారాలు తీసుకొచ్చి వారి ముందుంచేడు. అమ్మాయి లోపలికెళ్ళిపోయింది.

కాఫీలు తాగాక బయటికొచ్చారు ఇద్దరూ. వారితో పాటు ఆమె తండ్రికూడా వచ్చాడు.

"ఏ విషయమూ మరో రెండురోజుల్లో తెలియజేస్తామండీ!" చెప్పాడు శాస్త్రి.

బ్రహ్మి ఉసిరి తలనూనె
మరియు నల్ల పళ్ళ పొడి
బ్రహ్మి ఉసిరి తలనూనె ఆధునిక పద్ధతిలో తయారుచేయబడిన నూనె మాత్రమే కాదు, ఒక ఆయుర్వేద సౌందర్య ప్రసాదిని.
ఒక నల్ల పళ్ళపొడి కేవలం పళ్ళపొడే కాదు. ఒక ఆయుర్వేద ఔషధం.
ఆయుర్వేద సేవాశ్రమ్ లిమిటెడ్ ఉదయపూర్, వారణాసి, హైదరాబాద్.
heros'-AS-150 TEL

8 సంవత్సరాలు గ్యారంటీ గల మెరీ సూపర్ స్పెషల్ బంగారు కవరింగ్ నగలను 15 సంవత్సరాల పరిశోధన ఫలితంగా - భారత దేశంలో ప్రప్రథమంగా తయారు చేస్తూ, దేశమంతటా విరివిగా వి. పి. పి. ద్వారా పంపే సంస్థ. ఉచితంగా కేటలాగ్ పొంది అన్ని వివరాలు చూడగలరు. ఇందులోని నంబర్లు సూచిస్తూ, ఉత్తరం రాస్తే, వి. పి. పి. ద్వారా వస్తువులు పంపబడతాయి. (వి. పి. పి. చార్జీలు అదనం)


MERI GOLD COVERING WORKS. (Estd: 1963)
P.O. BOX 1405, 14, RANGANATHAN STREET
T. NAGAR MADRAS-600 017 INDIA



"అలాగేనండీ!"

రామకృష్ణకి మామయ్య మాటలు నచ్చలేదు.

"ఇంకా తెలియజేసేందుకేముందీ? మరో రెండు రోజుల్లో లగ్నాలు పెట్టుకుందాం అంటే సరిపోయేది." అనుకున్నాడు చిరాగ్గా.

ఓ ఖాళీ రిక్షాలో ఇద్దరూ ఎక్కి కూర్చున్నారు.


## కావలెను

పాక్షిక సమయంలో శక్తి సూటింగ్ షర్టింగ్ మరియు చీరల అమ్మకం అభివృద్ధి చేయుటకు జీతం లేదా కమీషన్‌గా నెలకు రు. 700/- సంపాదించుటకు ఏజెంట్లు కావలెను. ఉచిత సాహిత్యం మరియు శాంపిల్స్ కోసం దరఖాస్తు చేయండి.

**SHAKTI TEXTILES AGENCY (AJ)**
**Post Box No-1138, Delhi-110 006**

ఉచితం ఉచితం ఉచితం

## తెల్ల మచ్చలు

ఏ రకం తెల్లమచ్చలనైనా సరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. ఆటుపైన మామూలు చర్మంవలె నుండిపోవును. ప్రచారం కొరకు ఒక సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి.

Address
**GAUTAM CHIKITSALAYA (S-DD)**
**(P.O.) KATRI SARAI (GAYA)**


అమ్మాయి తండ్రి మరోసారి నమస్కారం చెప్పి అక్కడే ఆగిపోయాడు.

"లక్ష్మీనగర్ కాలనీ పోనీ!" రిక్షావాడితో చెప్పాడు శాస్త్రి.

"ఇంక అక్కడికెందుకు మామయ్యా! బస్ స్టాండ్‌కెళ్ళి ఇంటికెళ్ళిపోదాం!" అన్నాడు. రామకృష్ణ అడ్డుపడుతూ.

"అదేమిటి? ఇంకా రెండు సంబంధాలు చూడాలిగా!"

"అవసరం లేదు. నేను ఈ అమ్మాయినే చేసుకుంటాను! ఇంకెందుకు చూడడం?"

"చూడడంలో నష్టమేముందీ?" ఇబ్బందిగా అన్నాడు శాస్త్రి.

"నా కిష్టంలేదు మామయ్యా!" ఖండితంగా చెప్పాడతను.

గత్యంతరంలేక బస్ స్టాండ్ పోనీమని రిక్షావాడితో చెప్పాడతను.

"అమ్మాయికేం వంక లేదుగానీ ఆమె తల్లికి మతిస్థిరం లేదంటే కొంచెం ఆలోచించాల్సివస్తోంది...." తన మనసులోని విషయం బయటపెట్టాడు శాస్త్రి.

"తల్లికి మతిస్థిరం లేకపోతే అమ్మాయికేమయింది?"

"సాధారణంగా తల్లిలాగానే ఉంటారు పిల్లలు."

"నేననుకోనలా!"

శాస్త్రి ఇంకేమీ మాట్లాడలేదు. నచ్చక నచ్చక మేనల్లుడికి ఇలాంటి సంబంధం నచ్చినందుకు నవ్వాలో, ఏడవాలో తెలీటంలేదు.

తన బావ చనిపోవడం వల్ల వాడి వివాహం బాధ్యత తనే తీసుకున్నాడు. మరి ఇలాంటి సంబంధం చేస్తే, రేపు ఆ అమ్మాయి కేమయినా అయితే తనను నిందిస్తారంతరూ.

ఇంటి దగ్గర అక్కయ్యతో ఈ విషయాలన్నీ ఏకరువుపెట్టాడతను.

"ఉన్నది ఒక్కగానొక్కడు కొడుకు! మరి ఇంత ఇంటినీ, ఆడ బడుచులనూ చక్కగా చూసుకోవాలంటే ఎంత ఓపిక, తెలివి తేటలు ఉన్న అమ్మాయి కావాలీ! ఒక వేళ ఈ అమ్మాయికి కూడా అలామతి స్థిరం తప్పితే కష్టం కదూ!" తనూ సందేహంగా అందామె

"ఇదిగో చూడమ్మా! నేను పెళ్ళి చేసుకుంటే ఈ అమ్మాయినే చేసుకుంటాను!" పట్టుదలగా అన్నాడు రామకృష్ణ.

"చేసుకుంటే చేసుకోరా! మాకేమవుతుందీ? నీ భవిష్యత్తు ఆలోచించేగా చేస్తోందీ?" విసుగ్గా అన్నాడు శాస్త్రి.

"పోనీ మీకంత అనుమానంగా వుంటే సైకియాట్రిస్ట్‌ని కన్సల్ట్ చేద్దాం!" అన్నాడు రామకృష్ణ.

శాస్త్రి అందుకు ఒప్పుకున్నాడు.

"అంతేకాదు! మీ యిద్దరి జాతకాలు కూడా సరిపోవాలిగా!"

"అది తరువాత సంగతి!"

అయితే ఆ పూట్నోని సైకియాట్రిస్ట్ దగ్గరకు చేరుకున్నారిద్దరూ.

"తల్లికి పిచ్చి వున్నంత మాత్రాన పిల్లలకుకూడా రావాలనేమీ లేదు. 'పిచ్చి' వారసత్వం కాదు!" చెప్పాడతను.

రామకృష్ణ విజయగర్వంగా చూశాడు శాస్త్రి వేపు.

ఆ మర్నాడే ఆమె జాతకంతెప్పించారు.

జాతకం చూస్తూనే ఆశ్చర్యపోయాడు సిద్ధాంతి.

"అద్భుతమయిన జాతకం! నా కింత వరకూ ఇలాంటి జాతకం తటస్థపడలేదంటే నమ్మండి! కానీ ఓ దురదృష్టం కూడా వుంది...."

"ఏమిటది?" ఆత్రుతగా అడిగాడు రామకృష్ణ.

"మరో రెండు నెలల్లో ఈమె పెద్ద జబ్బుపాలవుతుంది. ఆ జబ్బు ఆమె ప్రాణం తీసుకుంటుంది. ఒకవేళ ఆమె ఆ అపాంతరంనుంచి బయటపడినా జీవితాంతం మంచంమీదనే గడపాలి!"


రామకృష్ణ మొఖం పాలిపోయింది. శాస్త్రికూడా విచిత్రంగా చూశాడు సిద్ధాంతి వేపు.

ఇద్దరూ ఇంటికి చేరుకున్నారు.

"ఈ జాతకాలూ, జోస్యాలూ అంతా ట్రాష్! నేనివేమీ నమ్మను!" అన్నాడు రామకృష్ణ.

"అలా అనకు! నీకు ఆ అమ్మాయిని చేసుకోవాలని ఉన్నంత మాత్రాన వీటిని నిరసించనక్కరలేదు." అన్నాడు శాస్త్రి.

"ఊహూ! ఇన్ని చిక్కులున్న ఈ




సంబంధం చేసుకోవడం నా కిష్టంలేదు." ఖండితంగా చెప్పింది రామకృష్ణ తల్లి.

రామకృష్ణ కేమి చెప్పడానికీ తోచడం లేదు.

ఆ అమ్మాయిని కాదని మరో పిల్లను చేసుకోవడం తన వల్ల కాదు.

అంతగా ఆమెచే ఆకర్షింపబడ్డాడు

"సరే! పోనీ మీ కంతగా ఈ జాతకాల మీద నమ్మకం వుంటే ఈ రెండు నెలలూ నేను వేచి వుంటాను. ఆ అమ్మాయికేం జరుగుతుందో చూద్దాం!" అన్నాడు ఆలోచించి.

"ఈలోగా మరి కొన్ని సంబంధాలు చూడవచ్చుగా." అడిగాడు శాస్త్రి.

"వద్దు మామయ్యా! నేనింక సంబంధాలు చూడను!"

చేసేదిలేక ఊరుకుండిపోయారందరూ.

రామకృష్ణ మళ్ళీ హైద్రాబాద్ వచ్చేశాడు.

రోజులు గడుస్తున్న కొద్దీ అతనిలో ఆలోచనలు ఎక్కువయిపోతున్నాయ్! ఈ జాతకాలూ, జోస్యాలూ అన్నీ నిజాలవుతాయా? పూర్తిగా నిజాలు కాకపోయినా కొంతవరకూ వాటి విలువ వాటికీ ఉంది. తర తరాలుగా వస్తున్న వాటిని పూర్తిగా వ్యతిరేకించడం తనకూ ఇష్టం లేదు. కాని వీటివల్ల పెళ్ళిళ్ళు ఆగిపోవడం మరీ ఛాందసం అనిపిస్తుంది.

నెలరోజులు గడచిపోయినయ్

హఠాత్తుగా శాస్త్రి వచ్చాడో రోజు ఆఫీసుకి.

"ఏమిటి మామయ్యా? ఇంత హఠాత్తుగా వచ్చావ్?"

"అలాకాంటీన్ కెళ్ళిమాట్లాడదాంపద!"

ఇద్దరూ కాంటీన్ కెళ్ళి కూర్చున్నారు.

"ఏమిటి సంగతి?" ఆదుర్దాగా అడిగాడు రామకృష్ణ.

"ఆ అమ్మాయి చనిపోయింది!"

రామకృష్ణ తృళ్ళిపడ్డాడు.

"నిజంగానా?"

"అవును! నిన్నే నాకు ఉత్తరం రాశాడు మధ్యవర్తి."

"ఎలా?"

"కారణం ఏమీ లేదు. హఠాతుగా తలపోటు అందిట. డాక్టర్‌ని పిలిపించేలోగానే చనిపోయిందిట."

జేబులోనుంచి మధ్యవర్తి రాసిన ఉత్తరం తీసి రామకృష్ణకు అందించాడు శాస్త్రి.

ఉత్తరం విప్పి చదివాడు రామకృష్ణ.

మహారాజశ్రీ శాస్త్రిగారికి,

నమస్కారం. ఆమధ్య మీరు చూసిన రంగనాథరావుగారి సంబంధం గురించి ఈ విచారకరమయిన వార్త తెలుపుతున్నందుకు చింతిస్తున్నాను. ఆయన కుమార్తె 'సంధ్య' హఠాత్తుగా మరణించింది. జబ్బేమీలేదు. తలపోటు అని చెప్పిందట. డాక్టర్‌ని పిలిపించేలోగానే చనిపోయింది. కనుక మరి వేరే సంబంధాలు చూసే విషయం వ్రాసే ఏర్పాట్లు చేస్తాను."

రామకృష్ణ చలనం లేకుండా కూర్చుండిపోయాడు కొద్ది నిమిషాలు.

అతనికింకా నమ్మకం కలుగటం లేదు. జాతకాలు ఇంత గురి తప్పనివని తననుకోలేదు.

"మరి నువ్వు వారం రోజులు సెలవు పెడితే ఏదో ఒక సంబంధం చూసి నిశ్చయించుకోవచ్చు...."

"నేనింకేమీ చూడదల్చుకోలేదు మామయ్యా! మీరే ఏదో ఒక సంబంధం చూసి సెటిల్ చేసేయండి...."

ఆ సాయంత్రమే శాస్త్రి వెళ్ళిపోయాడు.

మరో నెల రోజుల్లో రామకృష్ణ వివాహం జరిగిపోయింది.

"అబ్బ! పెద్ద యజ్ఞం చేసినట్లయింది అక్కయ్యా వీడి పెళ్ళి చేయడం! అలా సిద్ధాంతితోనూ, మధ్యవర్తితోనూ అబద్ధాలు చెప్పించకపోయినట్లయితే ఆ పిల్లనే చేసుకుంటానని కూర్చునేవాడు. మనకు మాత్రం ఆ పిల్ల నచ్చలేదా? కానీ వివాహం విషయంలో రిస్క్ తీసుకోవడం నాకిష్టంలేదు. ఇంటి బాధ్యతంతా ఆ పిల్లే తీసుకోవాలి! అలాంటి పిల్లకి మన ఖర్మ కాలి తల్లిలా మతిస్థిరం తప్పితే ఎవరికి నష్టం?" అన్నాడు శాస్త్రి రామకృష్ణ తల్లితో చుట్టుపక్కలెవరూ లేకుండా చూసి.

